క్లుప్తంగా

సీఎం కేసీఆర్ పేరిట ప్రత్యేక పూజలు

కనగల్ : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని దర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆలయంలో బుధవారం ఆలయ సిబ్బంది సీఎం కేసీఆర్ పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఓ జల్లేపల్లి జయరామయ్య, మాజీ చైర్మన్ నల్లబోతు యాదగిరి, అర్చకులు మల్లాచారి, శ్రవణాచారి, సిబ్బంది చంద్రయ్య, లింగయ్య, లింగస్వామి, నాగరాజు, ఉపేందర్‌రెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

కనగల్ : మండల పరిధిలోని చర్లగౌరారం గ్రామానికి చెందిన బొల్లం తిరుపతమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. బుధవారం ఆమె కుటుంబ సభ్యులను బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు పిల్లి రామరాజు పరామర్శించి రూ.10వేలు అందజేశారు. అదేవిధంగా ఎంపీపీ కరీంపాష రూ.5000 అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు చింతల యాదగిరి, హేమనాయక్, నల్లబోతు యాదగిరి, గుండెబోయిన ఉపేందర్‌యాదవ్, చిలకరాజు వెంకన్న, చింతల బ్రహ్మయ్య, రామలింగయ్య, నాగరాజు, శ్రీను, అశోక్, మహేష్ ఉన్నారు.

అంగన్‌వాడీల్లో వసతుల కల్పనకు కృషి



అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ

నార్కట్‌పల్లి : అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భవనంలోకి అంగన్‌వాడీ-1 కేంద్రాన్ని మార్చారు. బుధవారం ఆ కేంద్రాన్ని ఎంపీపీ ప్రారంభించి మాట్లాడారు. జెడ్పీ నిధులు రూ.3 లక్షలతో పాఠశాలల్లో మౌలిక సదుపాయలు కల్పించనున్నట్లు తెలిపారు. మండలంలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భవనాలను గుర్తించి వాటిలో అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలని ఎంపీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు పుల్లెలం ముత్తయ్య, దుబ్బాక పావని శ్రీధర్, సీడీపీఓ అస్రఅంజూమ్, సూపర్‌వైజర్ సరిత, అంగన్‌వాడీ టీచర్ యెల్ల భాగ్యమ్మ, వార్డు సభ్యులు మేడబోయిన శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పుల్లెంల అచ్చాలు, సత్తయ్య పాల్గొన్నారు.

రైతు బంధుకు దరఖాస్తు చేసుకోవాలి

కనగల్ : కొత్తగా భూమి రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులు రైతు బంధు కోసం ఆయా గ్రామాల ఏఈఓల వద్దకు వెళ్లి సంబంధిత పత్రాలను జతపరిచి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి బెజవాడ అమరేందర్‌గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 16జూన్ వరకు పాస్‌బుక్ వచ్చిన వారు అర్హులని తెలిపారు. మండల వ్యాప్తంగా 1319 మంది రైతులు రైతు బంధు కోసం ఇంకా దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందన్నారు.

కురిసిన వర్షం

కనగల్ : మండల వ్యాప్తంగా బుధవారం మధ్యాహ్నం ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. పది రోజులుగా తీవ్ర ఉక్కపోత, ఎండలతో తల్లడిల్లుతున్న మండల ప్రజలకు వర్షం కురవడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పత్తి విత్తనాలు విత్తిన రైతన్నలకు ఈ వర్షం ఉపశమనం కలిగించింది.

30న 'చలో హైదరాబాద్'

రామగిరి(నల్లగొండ): మాదిగ కుల వృత్తిదారులకు పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 30న చేపట్టనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు మారపాక నరేందర్ పిలుపునిచ్చారు. కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని బుధవారం ఆయన తిప్పర్తిలో ఆవిష్కరించి మాట్లాడారు. మండల అధ్యక్షుడు బొజ్జ ఎల్లయ్య మాదిగ, కొండేటి అంజి, పల్లె ఎల్లయ్య, ఊట్కూరి మోహన్ మాదిగ, గాదెపాక భిక్షం మాదిగ తదితరులు పాల్గొన్నారు.

నేడు అమరవీరుల సంస్మరణ దినోత్సవం

మర్రిగూడ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ జె.వెంకటేశ్వర్‌రావు బుధవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్నిశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

అనుమతులు లేకుండా పాఠశాల నిర్వహిస్తే చర్యలు

నకిరేకల్ : ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా ప్రైవేటు పాఠశాలలు నడిపేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నకిరేకల్ ఎంఈఓ ఎం.నాగయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి పాఠశాల ఈ విద్యాసంవత్సరం గవర్నింగ్ బాడీ నిర్ణయించి ఫీజుల తీర్మానం కాపీ, ప్రభుత్వం అనుమతి పొందిన కాపీని నోటీసు బోర్డుపై పెట్టాలని, మండల విద్యాధికారికి రెండు రోజుల్లో ఈ వివరాలు పంపించాలన్నారు.

ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం


నకిరేకల్ : యోగాసనాలు వేస్తున్న నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య


నల్లగొండలో యోగాసనాలు వేస్తున్న యోగా సాధకులు

నల్లగొండ టూటౌన్ : ప్రతి రోజు యోగాసనాలు చేయడం ద్వారా మానసిక ప్రశాంతతతోపాటు అనారోగ్య సమస్యలు రావని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని రామగిరి ఆర్య సమాజ్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యసమాజ్ అధ్యక్షుడు బోయపల్లి కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ గోపాల్ రెడ్డి, ఉపాధ్యక్షుడు కేశబోయిన శంకర్, కోశాధికారి గుండా కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయంలో యోగా దినోత్సవం

నల్లగొండ పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో బుధవారం యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం యోగా గురువులను బీజేపీ కార్యకర్తలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్, నూకల నరసింహారెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, బండారు ప్రసాద్, నాగం వర్షిత్‌రెడ్డి, కన్మంతరెడ్డి శ్రీదేవిరెడ్డి, హైమావతి, తార, నీరజ తదితరులు పాల్గొన్నారు.

యోగాతో మానసిక ప్రశాంతత

నకిరేకల్ : యోగాతో మానసిక ప్రశాంతత లభిస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నకిరేకల్‌లో ర్యాలీ నిర్వహించిన అనంతరం జెడ్పీ హైస్కూల్‌లో యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యోగా చేయడంతో మానసిక, దీర్ఘకాలిక వ్యాధులు సైతం దూరమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, యోగా గురూజీ మిర్యాల చల్మారాజు తదితరులు ఉన్నారు.

ఏవీయం విద్యాసంస్థల్లో..

నకిరేకల్‌లోని ఏవీయం విద్యా సంస్థల్లో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల అధినేత కందాళ పాపిరెడ్డి విద్యార్థులతో కలిసి యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కందాళ స్వప్నారెడ్డి, అడ్మినిస్ట్రేటర్ కందాళ శ్రీకాంత్‌రెడ్డి, ఎన్‌సీసీ ఇన్‌స్పెక్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రామగిరి(నల్లగొండ): యోగా దినో త్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఆర్యన్స్ యోగా అండ్ ఫిట్‌నెస్ సెంటర్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగా గురూజీ సంధ్య, సుమారు 150 మంది మహిళలు పాల్గొన్నారు.

పతంజలి యోగా సమితి ఆధ్వర్యంలో..

భారత స్వాభిమాన్ ట్రస్ట్, పతంజలి యోగా సమితి, వివిధ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలో బుధవారం 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా గురూజీలు, విద్యార్థులు యోగా ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో నాగం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి, కన్మంతరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ కన్మంతరెడ్డి శ్రీదేవి, యోగా గురువు కరుణాకర్, రాపోలు వెంకటేశ్వర్లు, జినుగు వెంకట్‌రెడ్డి, నాగేశ్వరావు పాల్గొన్నారు.

ఓక్ ట్రీ పాఠశాలలో ..

పట్టణంలోని ఓక్ ట్రీ పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల చైర్మన్ గింజల నరేందర్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు యోగా ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గడ్డం మంగారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎన్జీ కళాశాలలో..

నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాలలో ఎన్ఎస్ఎస్, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. యోగా ట్రెనర్ ప్రత్యూష ఆధ్వర్యంలో యోగా ప్రదర్శనలు చేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఘనశ్యామ్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సయ్యద్ మునీర్, అకడమిక్ కోఆర్డినేటర్ శ్రీనివాసులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు యాదగిరిరెడ్డి, వెంకట్‌రెడ్డి, డాక్టర్ ఎస్.యాదగిరి, డాక్టర్ భాగ్యలక్ష్మి, కె. శివరాణి, ఫిజికల్ డైరెక్టర్ కె.మల్లేష్, లైబ్రేరియన్ ఏ.దుర్గాప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంజీయూలో యోగా

నల్లగొండ రూరల్ : ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా మహాత్మాగాంధీ యూనివర్సిటీలో బుధవారం అధ్యాపకులు, విద్యార్థులు యోగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ రిజిస్ట్రార్ కృష్ణారావు మాట్లాడుతూ యూనివర్సిటీలో స్వల్పకాలికి యోగా కోర్సు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మద్దిలేటి, క్రీడల డైరెక్టర్ ఉపేందర్‌రెడ్డి, మచ్చేందర్, శేఖర్, రామచంద్రు, నాగరాజు, మారేష్, హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

బెటాలియన్‌లో..

నల్లగొండ క్రైం : యోగా దినోత్సవం సందర్భంగా అన్నెపర్తి బెటాలియన్‌లో పోలీస్ సిబ్బంది యోగా చేశారు. ఈ కార్యక్రమంలో కమాండెంట్ సాంబయ్య, అసిస్టెంట్ కమాండెంట్ వెంకన్న, యుగేందర్, యోగా శిక్షకుడు శశాంక్, సైదులు

వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

నల్లగొండ టౌన్ : ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రైల్వే స్టేషన్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యోగా గురువు రమేష్ పర్యవేక్షణలో సభ్యులు యోగసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు కె.పర్వతాలు, కార్యదర్శి టి.కృష్ణ, కోశాధికారి బెల్లి కొమరయ్య, సభ్యులు పాల్గొన్నారు.

చిట్యాల : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని చిట్యాల మండలంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్, సిట్ కంప్యూటర్ సొల్యూషన్ సెంటర్‌లో ఆర్ట్ ఆఫ్ లివింగ్ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో యోగాసనాలు వేశారు. పట్టణంలోని యోగా ధాన్య మందిరంలో సిద్ధ సమాధి యోగా శిక్షకురాలు చకిలం సంధ్యారాణి, సెయింట్ మేరీ స్కూల్, గ్రీన్ గ్రోవ్ స్కూల్‌లో విద్యార్థులు యోగాసనాలు వేశారు. పెద్దకాపర్తిలోని జెడ్పీహెచ్ఎస్ ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకుడు శేపూరి రవీందర్ చిన్నారులకు పండ్లు పంపిణీ చేశారు. మున్సిపాలిటీలోని శివనేనిగూడెంకు చెందిన ఇంటర్ విద్యార్థిని కన్నెబోయిన సిరిచందన వ్యవసాయ బావిలో వేసిన యోగాసనాలు అలరించాయి. హెచ్ఎంలు గోగికార్ మాధవి, రామలింగాచారి, గట్టు అలెగ్జాండర్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, సిట్ కంప్యూటర్ సొల్యూషన్ డైరెక్టర్ గంజి శ్రీరామ్ పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, ఎంపీడీఓ యాదగిరి, డిప్యూటీ తహసీల్దార్ మురళీధర్, ఎంపీటీసీలు పుల్లెంల ముత్తయ్య, దుబ్బాక పావని శ్రీధర్, ఇన్‌చార్జ్ ఏపీఓ రాంబాబు, సూపరింటెండెంట్ ప్రదీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేతేపల్లి : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఆయుర్వేద శాఖ ఆధ్వర్యంలో కేతేపల్లిలోని పీహెచ్‌సీ కేంద్రంలో యోగా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్, అనిత, మండల ఆయుర్వేద వైద్యాధికారి రామచంద్రయ్య, సీహెచ్ఓ సుందర్ నాయక్, జటంగి వెంకటనర్సయ్యయాదవ్, సాదె నాగయ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కట్టంగూర్ : ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో బుధవారం విద్యార్థులతో యోగాసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో దుగినవెల్లి హైస్కూల్ హెచ్ఎం వీరారెడ్డి, ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


నల్లగొండలో యోగా గురువులను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు


నల్లగొండలో ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు

శాలిగౌరారం : మండలకేంద్రంలోని పీహెచ్‌సీతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలో మండల వైద్యాధికారి వెంకన్న, సిబ్బంది యోగాసానాలను వేశారు. వల్లాల మోడల్‌స్కూల్‌లో ఎన్‌సీసీ విద్యార్థులు యోగా శిక్షకుడు రాచకొండ శ్రీధర్ ఆధ్వర్యంలో యోగాసనాలు వేశారు.

మర్రిగూడ : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మండల కేంద్రంలోని సీహెచ్‌సీలో వైద్యులు, సిబ్బందితో కలిసి యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు దీపక్, తరుణ్, రుబీనా, బాలమణి, నాగరాజు, యోగా ట్రైనర్ విప్లవ్, వైద్య సిబ్బంది, ఏఎన్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.


కట్టంగూర్ : దుగినవెల్లి హైస్కూల్‌లో యోగా చేస్తున్న విద్యార్థులు


చిట్యాలలో యోగాసనాలు వేయిస్తున్న పల్లపు బుద్ధుడు


శాలిగౌరారం : మోడల్ స్కూల్‌లో..


నల్లగొండలోని ఓక్ ట్రీ పాఠశాలలో..


కేతేపల్లి : యోగా చేస్తున్న ఎంపీపీ శేఖర్


మర్రిగూడ : యోగా చేస్తున్న వైద్యులు

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

మునుగోడు : బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చినాటి నుంచి పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందుతోందని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 40 మందికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బుధవారం మునుగోడులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామి, నారాయణపురం జెడ్పీటీసీ వీరమళ్ల భానుమతివెంకటేషం పాల్గొన్నారు.

శాలిగౌరారం : మండలంలోని ఉప్పలంచ గ్రామానికి చెందిన భూపతి భిక్షమయ్యకు మంజూరైన రూ.2 లక్షల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బుధవారం తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ నియోజకవర్గంలోని అర్వపల్లిలో అందజేశారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న, సింగిల్‌విండో చైర్మన్ తాళ్ళూరి మురళి, చామల మహేందర్‌రెడ్డి, మామిడి సర్వయ్య, గంట శంకర్, జలేందర్ తదితరులు ఉన్నారు.

'బీఆర్‌ఎస్ నాయకులు అరాచకం సృష్టిస్తున్నారు'

చండూరు : మండలంలోని తుమ్మలపల్లిలో గల రామలింగేశ్వర స్వామి ఆలయంలో దశాబ్ది ఉత్సవాల్లో బీఆర్‌ఎస్ నాయకులు అరాచకం సృష్టించారని బంగారిగడ్డ ఎంపీటీసీ పల్లె వెంకన్న బుధవారం ఓ ప్రకటనలో ఆరోపించారు. ఆధ్యాత్మిక వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిని ప్రస్తుత ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విమర్శించడం తగదన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు పో లీసులతో తనను దూరంగా పంపించారని అ న్నారు. ప్రొటోకాల్ మేరకు ఈఓ తనకు ఆహ్వానం పలికితేనే వెళ్లానన్నారు. ఆధ్యాత్మిక వేడుకల్లో రాజకీయ విమర్శలు చేయడం ఏంటని ప్రశ్నించారు.

జెడ్పీ నిధులు మంజూరు


మాట్లాడుతున్న జెడ్పీటీసీ స్వరూపరాణి

మునుగోడు : మండలంలోని వివిధ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు తన కోటా నుంచి జిల్లా పరిషత్ నిధులు రూ. 35లక్షల 50వేలు మంజూరైనట్లు జెడ్పీటీసీ నారబోయిన స్వరూపరాణి తెలిపారు. బుధవారం మునుగోడులో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. మునుగోడులో దళితుల శ్మశానవాటిక నిర్మాణానికి రూ.7.50 లక్షలు, లక్ష్మీదేవిగూడెంలోని అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీ హాల్‌కు రూ.5 లక్షలు, లక్ష్మీదేవిగూడెంలోని దళితుల శ్మశానవాటికలో స్నానాల గదులకు రూ.5 లక్షలు, మునుగోడులో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీకి రూ.1.50 లక్షలు, గుండ్లోరిగూడెం గ్రామ పంచాయతీలో పైపులైన్ ఏర్పాటుకు రూ.1.50 లక్షలు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణానికి రూ.1.50లక్షలు, కోతులారం ప్రాథమిక పాఠశాల చుట్టూ ప్రహరీకి రూ. 2 లక్షలు, పైపులైను ఏర్పాటుకు రూ.3 లక్షలు, చీకటిమామిడి గ్రామంలో అంగన్‌వాడీ భవన మరమ్మతులకు రూ.1.50 లక్షలు, కొరటికల్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్ర మరమ్మతులకు రూ.1.50 లక్షలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరమ్మతులకు రూ.1.50లక్షలు, చొల్లేడు గ్రామంలో మంచి నీటి పైపులైను ఏర్పాటుకు రూ. 4 లక్షల చొప్పున మంజూరైనట్లు తెలిపారు. ఈ సమావేశంలో వైఎస్ ఎంపీపీ అనంత వీణలింగస్వామి, బీఆర్‌ఎస్ నాయకులు జంగిలి నాగరాజు, గణేశ్, బండారి మల్లేష్ పాల్గొన్నారు.

జయశంకర్ పోరాటం మరువలేనిది


నల్లగొండలో జయశంకర్ సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న టీవీవీ నాయకులు


నల్లగొండలో జయశంకర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కనగల్ ఎంపీపీ కరీంపాష

నల్లగొండ టూటౌన్ : ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన పోరాటం మరువలేనిదని జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. జయశంకర్ 12వ వర్ధంతి సందర్భంగా బుధవారం మున్సిపల్ కార్యాలయం పక్కన ఉన్న జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, మార్కెట్ చైర్మన్ చీర పంకజ్‌యాదవ్, నిరంజన్‌వలి, జి. వెంకటేశ్వర్లు, సుంకరి మల్లేష్‌గౌడ్, అభిమన్యు శ్రీనివాస్, ఖయ్యుంబేగ్, సమి, మాలె శరణ్యారెడ్డి, కొండూరు సత్యనారాయణ, గోగుల శ్రీనివాస్, జమాల్‌ఖాద్రీ, రావుల శ్రీనివాస్‌రెడ్డి, యాట జయప్రద, పద్మ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ విగ్రహానికి గుత్తా అమిత్ నివాళి

ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా బుధవారం గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి నల్ల గొండలో జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు వనం వెంకటేశ్వర్లు, ఐతగాని స్వామిగౌడ్, నాగులవంచ వెంకటేశ్వర్లు, గోపాల్‌రెడ్డి, హన్ను పాల్గొన్నారు.

నల్లగొండ టౌన్ : ప్రొఫెసర్ జయశంకర్ సార్ 12వ వర్ధంతి సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలోని ఆయన విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మిర్యాల యాదగిరి, కొండేటి మురళి, కల్లూరి సత్యంగౌడ్, వల్ల కీర్తి, శ్రీనివాస్, పగిళ్ల కృష్ణ, అరవింద్‌గౌడ్ పాల్గొన్నారు.

నల్లగొండ రూరల్ : జయశంకర్ సార్ 12వ వర్ధంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయ సమీపంలోని ఆయన విగ్రహానికి టీవీవీ నాయకులు పూలమాలలు వేసి నివాళుర్పించారు. టీవీవీ రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగయ్య, జిల్లా అధ్యక్షుడు పందుల సైదులు, మానుపాటి భిక్షమయ్య, విజయ్, జనార్దన్ గౌడ్, బొజ్జ దేవయ్య, నరేష్‌గౌడ్, రామన్న, వెంకన్న, హరికృష్ణ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

కనగల్ : నల్లగొండ పట్టణంలోని జయశంకర్ విగ్రహానికి బుధవారం కనగల్ బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఎంపీపీ కరీంపాష పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏర్రొల్ల సంజీవ, కన్నెబోయిన సతీష్, కూడాలి యాదయ్య, చంద్రయ్య, బద్రూ, నారాయణ తదితరులున్నారు.

పాఠశాలకు కంప్యూటర్, జీరాక్స్ మిషన్ అందజేత


కంప్యూటర్ అందజేస్తున్న రామకృష్ణ

శాలిగౌరారం : మండలంలోని ఇటుకులపహాడ్ జెడ్పీ ఉన్నత పాఠశాలకు అదే గ్రామానికి చెందిన చైత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం రూ. 60 వేల విలువ గల కంప్యూటర్, జీరాక్స్ మిషన్‌ను ఫౌండేషన్ చైర్మన్ ఎంగలి రామకృష్ణ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి ఎంగలి అంజయ్య జ్ఞాపకార్థం గ్రామంలో సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఏడుకొండలు, ఎస్ఎంసీ చైర్మన్ అంబటి రమేష్, సైదులు, రాంబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పాలనలో ఆలయాలకు పూర్వ వైభవం


నల్లగొండలో ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే కంచర్ల, ఎమ్మెల్సీ కోటిరెడ్డి


చండూరు : మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల


కేతేపల్లి : ఇనుపాముల శివాలయంలో యాగంలో పాల్గొన్న ఎమ్మెల్యే చిరుమర్తి

కేతేపల్లి : బీఆర్‌ఎస్ పాలనలో ఆలయాలు, ప్రార్థనా మందిరాలు పూర్వ వైభవాన్ని సంతరించుకుంటున్నాయని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఇనుపాముల శివాలయంలో నియోజకవర్గ స్థాయి ఆధ్యాత్మిక వేడుకలు నిర్వహించారు. ఆలయంలో అభిషేకాలు, సుదర్శన యాగం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ధూపదీప నైవేద్యం పథకం ద్వారా ఆలయ అర్చకులకు రూ.6 వేల నుంచి రూ.10 వేల వరకు గౌరవ వేతనాన్ని పెంచుతూ సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. అనంతరం ధూపదీప నైవేద్యం పథకం కింద ఆలయాల్లో నియమించబడిన పురోహితులకు ఎమ్మెల్యే ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, కేతేపల్లి, నకిరేకల్ మండలాల జెడ్పీటీసీలు బొప్పని స్వర్ణలతసురేష్, మాద ధనలక్ష్మి, సర్పంచులు జాల వెంకట్‌రెడ్డి, బడుగుల శ్రీనివాస్‌యాదవ్, గోలి మంజుల ఆలయ కమిటీ చైర్మన్ కానుగు యాదగిరి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జి.సత్యనారాయణగౌడ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మారం వెంకట్‌రెడ్డి, ఆలయ ధర్మకర్తలు పాల్గొన్నారు.

చండూరు : బీఆర్‌ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని ఆలయాలకు పునరుజ్జీవం తీసుకొచ్చి అభివృద్ధి చేస్తోందని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తుమ్మలపల్లి గ్రామంలోని రామలింగేశ్వర ఆలయం వద్ద బుధవారం జరిగిన ఆధ్యాత్మిక దినోత్సవానికి ఆయన హాజరై మాట్లాడారు. తాను ఉద్యమకాలంలో రామలింగేశ్వరస్వామి ఆలయానికి లక్ష రూపాయల విరాళంతోపాటు ఐమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయించానని తెలిపారు. కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక దినోత్సవాన్ని జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సమావేశానికి ముందు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా 22 మంది అర్చకులకు ధూపదీప నైవేద్య మంజూరు పత్రాలను అందజేశారు. తుమ్మలపల్లి రామలింగేశ్వర ఆలయానికి పార్కింగ్ స్థలం లేకపోవడంతో ఎకరం భూమిని ఆలయానికి రాసిచ్చిన గ్రామానికి చెందిన ఎత్తపు మధుసూదన్‌రావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, ఎంపీపీ పల్లె కళ్యాణి, దేవాదాయ శాఖ ఈఓ జయరామయ్య, ఎంపీడీఓ యాకూబ్ నాయక్, సర్పంచ్ కురపాటి రాములమ్మ, ఎంపీటీసీ పల్లె వెంకన్న, భానుమతి, అన్నెపర్తి శేఖర్, గుంటి వెంకటేశం, పల్లె వెంకటయ్య, బ్రాహ్మణ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు ప్రవీణ్ శర్మ, కిషన్ శర్మ, ఉజ్జిని అనిల్‌రావు, కురుపాటి సుదర్శన్, సైదులు, పాల్గొన్నారు.

చిట్యాలలో ఆధ్యాత్మిక దినోత్సవం

చిట్యాల : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చిట్యాల పట్టణంలోని శ్రీ కనకదుర్గ ఆలయంలో బుధవారం ఆధ్యాత్మిక దినోత్సవం నిర్వహించారు. ఆలయ అర్చకులు దౌలతాబాద్ వాసుదేవశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శీలా సత్యనారాయణ, డైరెక్టర్లు గంజి వెంకటేశం, పోకల అచ్చాలు, జిట్ట శేఖర్, విమల, వరకాంతం నర్సిరెడ్డి పాల్గొన్నారు.

మైనార్టీల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం

రామగిరి(నల్లగొండ): మైనార్టీల సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆధ్యాత్మిక దినోత్సవంలో భాగంగా నల్లగొండ పట్టణంలోని మదీన మసీదులో బుధవారం ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మైనార్టీలకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిరంజన్‌వలీ, ఫరీదొద్దీన్, జాఫర్, జమాల్ ఖాద్రీ, ఆయూబ్, సందినేని జనార్దన్‌రావు, రావుల శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రైతుల శ్రమదానం

శాలిగౌరారం : శాలిగౌరారం ప్రాజెక్టులోకి నీరువచ్చే ప్రధాన రాచకాల్వలో రామన్నపేట మండలం తుర్కపల్లి వద్ద తలుపులు లేకపోవడంతో తూముల షట్టర్ల ద్వారా నీరువృథా అవుతోంది. దీంతో శాలిగౌరారం, జాలోనిగూడెం రైతులు బుధవారం శ్రమదానం చేసి ఇసుక బస్తాలను అడ్డుగా వేసి నీటి వృథాను అరికట్టారు.

అభివృద్ధి పనులు ప్రారంభం


పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ స్వామి

మునుగోడు : మండలంలోని సింగారం గ్రామంలో ఊకొండి ఎంపీటీసీ పోలగోని విజయలక్ష్మిసైదులు గౌడ్ నిధులు రూ. 5.50 లక్షలతో మంచి నీటి పైపులైను ఏర్పాటుతోపాటు కల్వర్టు పనులను బుధవారం ఎంపీపీ కర్నాటి స్వామి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుర్రాల పరమేష, మాజీ సర్పంచ్‌లు సోమగోని సంతోష్, ఉప్పునూతల రమేష్, జిల్లా వెంకటేషం, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.